W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

28-1-2026



## ఉపాధి హామీలో అవకతవకలు

బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన 18వ విడత ప్రజావేదికలో మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ నిర్వహించి గ్రామ సభలు నిర్వహించిన అనంతరం సంభందిత నివేధికలను ప్రజావేదికలో చదివి వినిపించారు.

5



3

భద్రాద్రి బ్యూరో, మహా

# మున్సిపల్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్

### షెడ్యూల్ విడుదల.. అమల్లోకి ఎన్నికల కోడ్

- ఫిబ్రవరి 11న ఎన్నికలు.. 13న ఓట్ల లెక్కింపు
- నేటి నుండి నామినేషన్ల పర్వం
- జిల్లా కేంద్రంలో వేడెక్కిన రాజకీయ వాతావరణం

మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడెప్పుడు అంటూ ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఎట్టకేలకు ఎన్నికల నిర్వహణకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణ కొరకు గ్రీన్ సిగ్నల్ రావడంతో కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వం మొదల కానుంది.

### ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం...

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. పారదర్శకంగా జరిగే ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ పాల్గొన్నారు.



## ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయాలి

5 రోజుల బ్యాంకింగ్ విధానంను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కొత్తగూడెం పట్టణం లో బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రాంతీయ కార్యదర్శి కే.శ్రీకాంత్, ఎస్బిఐ యూనియన్ కార్యదర్శి భవాని శంకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఈ.శాంతిలు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం తగ్గించాలని కోరారు.



4

## దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం

దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.



# జర్నలిస్టుల పోరాటం ఫలించింది

## టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్

## అక్రిడిటేషన్ల సవరణ జీవోపై టీయూడబ్ల్యూజె హర్షం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** జర్నలిస్టులను విభజించేలా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో గతంలో తీసుకొచ్చిన జీవోపై ప్రభుత్వం వెనక్కి తగ్గిందని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం 252 జీవోను విడుదల చేసిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ జీవో వల్ల జర్నలిస్టులకు నష్టం జరుగుతుందని భావించి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు పాత్రికేయులు నష్టం జరిగే జీవోపై భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పోరాట ఫలితంగానే జీవో సవరణ చేసి డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని సవరణ జీవోలో ప్రభుత్వం పేర్కొందని వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల్లో తప్పనిసరిగా మహిళలకు 33శాతం జారీ చేయాలని ప్రభుత్వం పేర్కొందని చెప్పారు. అయితే డెస్క్ జర్నలిస్ట్ లకు ఎన్ని కార్డులు ఇస్తారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. యూనిట్ ఉన్న జిల్లాలకు కాకుండా అన్ని జిల్లాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్డుల సంఖ్య తగ్గించకుండా గతంలో మాదిరిగా అర్హులందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని కోరారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం



**పినపాక, మహా:** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు మంగళవారం పినపాక మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలను వారు ప్రజలకు వివరించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్?బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనదారులు సూచిక బోర్డులు, సిగ్నళ్లను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని వారుతెలిపారు. ఈ అవగాహన సదస్సులో తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపిడిఓ సంకీర్త్, ఎస్ఐ సురేష్, ప్రభుత్వ వైద్యులు ప్రశాంత్, ఉద్యోగులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** 5 రోజుల బ్యాంకింగ్ విధానంను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కొత్తగూడెం పట్టణంలో బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రాంతీయ కార్యదర్శి కే.శ్రీకాంత్, ఎస్బిఐ యూనియన్ కార్యదర్శి భవాని శంకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఈ.శాంతిలు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం తగ్గించాలని కోరారు. పని వ్యక్తిగత జీవన సమతుల్యత సాధించేందుకు 5 రోజుల బ్యాంకింగ్ విధానం అత్యవసరం అని వారు స్పష్టం చేశారు. ఇది ఉద్యోగులకే కాకుండా ప్రజలకు కూడా మేలు చేసే నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్?ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.కృష్ణారావు, శ్రీకాంత్, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు, వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్

- షెడ్యూల్ విడుదల.. అమల్లోకి ఎన్నికల కోడ్
- ఫిబ్రవరి 11న ఎన్నికలు.. 13న ఓట్ల లెక్కింపు
- నేటి నుండి నామినేషన్ల పర్వం
- జిల్లా కేంద్రంలో వేడెక్కిన రాజకీయ వాతావరణం





**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడెప్పుడు అంటూ ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఎట్టకేలకు ఎన్నికల నిర్వహణకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణ కొరకు గ్రీన్ సిగ్నల్ రావడంతో కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వం మొదల కానుంది. ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనున్నాయి. 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్నది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమలకు వచ్చింది. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. సమరానికి ముహూర్తం పిక్స్ కావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పోటీ పడేందుకు సిద్ధంగా ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, భారతీయ జనతా పార్టీ, సిపిఎంతో పాటు ఇతర పార్టీల వారు ఎన్నికల్లో ఎలా ముందుకు పోవాలో చర్చలు మొదలు పెట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కొందరు ప్రముఖ రాజకీయ నాయకులు వ్యూహాలకు పదును పెట్టారు.

## ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు.
పారదర్శకంగా జరిగే ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, అశ్వరావు పేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధి లో 24 వార్డ్ లకు ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పిఓలు, ఓపిఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి,, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎన్నికల నోడల్ అధికారులు బాబురావు, త్రినాధ్ బాబు, రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో సరిపడ మందులు అందుబాటులో ఉన్నాయి

**నేలకొండపల్లి, మహా:** జిల్లా లోని అన్ని ప్రభుత్వ హస్పిటల్స్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీయంఅండ్ హెచ??వ) డాక్టర్.డి.రామారావు పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాధారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. వైద్యం కోసం వచ్చిన పేషంట్స్ ను సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న షెడ్ పనులను పరిశీలించారు. నేలకొండపల్లి నుంచి పీహెచ్సీ ని చెరువుమాధారం కు తరలించిన తరువాత సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన తాత్కాలిక మరమ్మతుల గురించి చర్చించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు....జిల్లాలో ప్రభుత్వ హస్పిటల్ లో కార్పోరేట్ స్థాయి లో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 అర్భన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రోగులకు మందుల కొరత లేదన్నారు. చెరువుమాధారం పీహెచ్సీ ని కొత్తగా ఏర్పాటు చేసిన తరువాత ప్రతీ రోజు 60 మంది కి పైగా పేషెంట్స్ వస్తున్నారని పేర్కోన్నారు. అన్ని రకాల వైద్య సేవలు సంపూర్ణంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దగ్గు జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా ఉందన్నారు. చలి తీవ్రత తగ్గిన తరువాత తగ్గే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ హస్పిటల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ కుమార్, వైద్యాధికారులు డాక్టర్.సన, డాక్టర్. నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, జనవరి 27 మహా:** ముఖ్యమంత్రి కప్–2026 మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి క్రీడల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....పల్లె నుంచి ప్రపంచ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోటీల వలన గ్రామీణ ప్రాంతాలలో దాగి ఉన్న క్రీడా ప్రతిభవెలుగులోకి వస్తుందని అన్నారు. ఈ నెల 30 న బాలుర, 31 న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో విజేతలను జిల్లా స్థాయి కి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పీఈటీలు అన్నపూర్ణ, రామకృష్ణ. సోడెపొంగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం

- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది
- తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య
- మధిర నియోజకవర్గంలో దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం






**మధిర,మహా:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో డిప్యూటీ సీఎం, తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూచదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం మన ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని, ఉన్నత విద్య అభ్యసించే వారికి 5% రిజర్వేషన్ అందిస్తుందని, +ూ 34 ద్వారా దివ్యాంగ ఉద్యోగస్థులకు ఎక్కడ ఉద్యోగం చేస్తే అక్కడే ప్రమోషన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిందని, 100 కోట్లు బడ్జెట్ కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు మంజూరు చేసిందని, దానిలో మన గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి సహాయ సహకారాలు చాలా ఉన్నాయని కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, స్థానిక సీడీపీఓ బాల త్రిపుర సుందరి, ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధి హామీలో అవకతవకలు

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన 18వ విడత ప్రజావేదికలో మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ నిర్వహించి గ్రామ సభలు నిర్వహించిన అనంతరం సంభందిత నివేధికలను ప్రజావేదికలో చదివి వినిపించారు. ప్రతి పంచాయతీలోనూ డిమాండ్ నో డిమాండ్ అనేది చూపకపోవడం సర్వసామాన్యమైంది అలాగే పని జరిగిన ప్రదేశంలో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పై ఆడిట్ అధికారులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కొంతమంది పనిచేసినప్పటికీ వారికి నేటికి వారి ఖాతాలో జమ కాలేదని అధికారుల ముందు ఉంచారు అలాగే పని వేతనం కంటే అదనంగా చెల్లించినట్లు గుర్తించారు . కొంతమంది పనులకు రాకపోయినా వారి ఖాతాలో నగదు జమైనట్లు గుర్తించారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉపాధి హామీ పనికి సంబంధించి నోటీసు బోర్డులు ఏర్పాటు చేయవలసి ఉన్న కొన్ని గ్రామపంచాయతీలలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయలేదని తెలియజేశారు. పంచాయతీలలో జరిగిన అవకతవకలపై ఏపీ డి రవి అసహనం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సామాజిక తనిఖీ వేదికకు సకాలంలో కార్యదర్శులు హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే సమస్య సామాజిక తనిఖీ వేదికలలో పదేపదే పునరావృతం అయితే దానికి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయడం కాకుండా పూర్తిగా విధుల నుంచి తొలగించే నిబంధన ఉందని ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సామాజిక వేదికలో బయటపడ్డ సమస్యలను భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించారు. భవిష్యత్తులో అలా జరగకుండా చూసుకుంటామని ఏపీఓ విజయలక్ష్మి సమాధానం ఇచ్చారు. 18వ సామాజిక తనిఖీ ప్రజావేదికకు ఉపాధిహామీ కూలీలు డిమాండ్ ఇచ్చిన రైతులు పనులు చేయించుకున్న రైతులు హాజరు కాకపోవడం గమనార్హం, వారికి సమాచారం లేకపోవడమా, వారే రాలేదా అనేది సంభందిత అదికారులకు తెలియాలి. ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు హాజరయ్యారు .వారిని ఉద్దేశించి ఉన్నత అధికారులు మాట్లాడుతూ విలేజ్ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో ఎప్పటిలాగానే నాటిన మొక్కలు చనిపోయినట్లు కొన్ని బతికి ఉంచినట్లు వ్యవసాయదారులకు మునగ, యుకాలిప్టస్ మొక్కలు పంపిణీ చేసిన అవి బతకలేదని వాటి స్థానంలో వేరే పంట పండించారని నివేదికలో చదివి వినిపించారు ఇలా అవసరంలేని రైతులకు పంటలు పండించాలని ఎస్టిమేషన్ వేసి మొక్కలు పంపిణీ చేసి వేల రూపాయలు ప్రభుత్వం ధనం వృధా చేయడం ఆ పంట స్థానంలో వేరే పంట వేసామని చూయించటం పరిపాటి అయిపోయింది. ఉపాధి హామీ ప్రజా ఉపయోగం గా ఉండాల్సింది పోయి వృధా గా మారింది. ఒకరి పనిని ఇంకొకరు చేసినట్లు చూపించటం వంటివి వెలుగులోకి వచ్చాయి. చేసిన పనికి నగదు జమ కాకపోవడం సంతకాలు కొట్టివేతలు ఉండడం పనికి తగిన వేతనం అందకపోవడం చేసిన పని కంటే ఎక్కువ వేతనం చెల్లించడం వంటివి వెలుగులోకి వచ్చాయి. మరలా ఇది పునరావృతం కావద్దని తెలియజేస్తూనే ఉన్నారు. నర్సరీలలో మొక్కలు పెంచారు వాటి నిర్వహణ అంతంత మాత్రమే కొన్ని గ్రామాల్లో పంపిణీ చేసినట్లుగా పేర్కొన్నారు కొన్ని గ్రామాల్లో మొక్కలు నాటితే చనిపోయాయని చూయించారు. జరిగిన తప్పులే ఈజీఎస్ సిబ్బంది వాటిని మరలా మరలా పునరావృతం చేస్తూనే ఉన్నారు . పంచాయతీల వారీగా లక్ష్మీపురం,నకిరి పేట, వేపల గడ్డ,సారపాక, ఇర వెండి, తాళ్ల గొమ్మూరు, కోయగూడెం,ఇర వెండి,తాళ్ల గొమ్మూరు, మోతే , నాగినేని ప్రోలు , టేకుల చెరువు,బూర్గంపహాడ్,పినపాక పట్టి నగర్, ఉప్పు సాక ,మొరంపల్లి బంజర, కృష్ణ సాగర్ , అంజనాపురం గ్రామపంచాయతీ నివేదికను బిఆర్పి చదివి వినిపించారు. ఆడిట్ కు సంబంధించి పూర్తిస్థాయి నివేదికనులను ఎస్ఆర్పి రాజశేఖర్ అదనపు డిఆర్డిఓ కి అందజేశారు . ప్రజావేదికలో అదనపు డి ఆర్ డి ఓ రవి అవకతవకలును వెల్లడించారు. రికవరీ,పెనాల్టీ మొత్తం 39409 రూపాయలు విధించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివివివొ రమణ,ఆడిట్ బృందం ఇంచార్జ్ అనూష, ఎస్ పి ఎమ్ వేణు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

**బూర్గంపహాడ్ మహా:** చర్ల నుండి హైదరాబాదుకు లారీలో అక్రమంగా తరలిస్తున్న గోవులను బూర్గంపహాడ్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం లారీలో పశువులను అక్రమ రవాణా చేస్తున్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై నాగబిక్షం సిబ్బందితో కలిసి మంగళవారం తెల్లవారుజామున మణుగూరు క్రాస్ రోడ్డు నందు లారీలో చింతూరు నుండి హైదరాబాదు కళేబాలకు అక్రమంగా తరలిస్తున్న 02 ఆవులు, 29 ఎద్దులు పట్టుకొని పాల్వంచ గోశాలకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. కాగా లారీలో పశువులను అక్రమ రవాణా చేయుచున్న హైదరాబాదుకు చెందిన అస్లాం ఖాన్, సమీర్లను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. చర్ల కు చెందిన రియాజ్ చింతూరు నందు అక్రమంగా పశు వులను లోడ్ చేసి హైదరాబాద్ కు చెందిన కైసర్ అనే వ్యక్తికి తరలిస్తుండగా పట్టుకున్నామని అన్నారు. లారీ డ్రైవర్ జాకీర్, కైసర్, రియాజులు పరారీలో ఉన్నారని వారి ఆచూకీ కోసం గాలిస్తున్నామని తెలిపారు.

# శ్రీ సమ్మక్క-సారక్క మహిళ ట్రైబల్ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు పరస్పర సహాయ సహకార సంఘము లిమిటెడ్ డాక్యుమెంట్స్ మిస్సింగ్

**పినపాక, మహా:** మండల పరిధి సింగిరెడ్డి పల్లి పంచాయతీ మద్దుల గూడెం గ్రామానికి చెందిన శ్రీ సమ్మక్క-సారక్క మహిళ ట్రైబల్ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు పరస్పర సహాయ సహకార సంఘము లిమిటెడ్ కు సంబంధించిన డ్యాక్యుమెంట్స్ బస్సు లో పోవడం జరిగింది .ఈ మేరకు ఆ సంఘం అధ్యక్షురాలు కొరసా చంద్రకళ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల జనవరి8న తమ సొసైటీ కార్యకలాపాల కోసం కొత్తగూడెం కి వెళ్లి తమ స్వగ్రామం పినపాక మండలం మద్దుల గూడెం వస్తున్న క్రమంలో మణుగూరు బస్సులో ముఖ్యమైన డాక్యుమెంట్ల తో కూడిన ఫైల్ పోవడం జరిగింది అని తెలిపారు. మినిట్స్ బుక్, రిజిస్ట్రేషన్ కాపీ,, బైలాస్ మరియు ఇతర ముఖ్య డాక్యుమెంట్స్ పోవడం జరిగింది అని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీ సమ్మక్క-సారక్క మహిళ ట్రైబల్ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు పరస్పర సహాయ సహకార సంఘము లిమిటెడ్, రిజిస్ట్రేషన్ నెం. TS/BDR MACS 2021-1/WS, ఉపాధ్యక్షురాలు ఎల్లబోయిన సమ్మక్క ,కార్యదర్శియలకం శ్రీదేవి, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్య పరిష్కారం

## గ్రామ సేవలో భాగమౌతా చెరుకుమల్ల.. అభినందించిన గ్రామస్తులు



**జూలూరుపాడు, మహా:** మండల పరిధి పడమట నర్సాపురం గ్రామం ప్రధాన సెంటర్ నుండి గోపాలకుంట చెరువుకు వెళ్లే ప్రధాన రహదారి భారీ వృక్షాలు, ముళ్ళ పొదలతో రహదారిని కమ్మేసి రైతులు, రైతు కూలీలు, పశువులు నడవడానికి సమస్యగా మారింది. నిత్యం ఎంతోమంది తమ అవసరాల కోసం అసౌకర్యంగా మారిన దారి గుండానే అవసరం కోసం రాకపోకలు సాగించాల్సి వస్తుంది. ఈ ప్రజా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు సోషల్ మీడియా ద్వారా కోరడం జరిగింది. ప్రజా సమస్యను అర్థం చేసుకున్న గ్రామ పెద్దలు చెరుకుమల్ల రుక్కయ్య వెంటనే స్పందించి నేను సైతం గ్రామ సేవలో భాగమవుతానని తన సొంత ఖర్చులతో ప్రజా సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం గ్రామస్తులతో కలసి జెసిబి తో రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న ముళ్ళపొదలు, భారీ వృక్షాలను తొలగించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చర్యలు చేపట్టారు. ఎన్నో సంవత్సరాలుగా దారి సరిగా లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల పెను సమస్యను పరిష్కరించిన చెరుకుమల్ల రుక్కయ్యను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం చిన్న రాజు, లేళ్ళ అప్పి రెడ్డి, లేళ్ళ రామిరెడ్డి, నాగ శ్రీనివాసరావు, బాదావత్ వెంకట్ రామ్, కల్లూరి ప్రసాద్ రావు, వెలగా తిరుపతిరావు, దుప్పలపూడి సాంబశివరావు, పుప్పాల శ్రీనివాసరావు, నాగ కోటేశ్వరరావు, గోసు రామారావు, లేళ్ళ నవీన్ రెడ్డి, మార్కాపురి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేస్తాం

**మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధం**

**జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ వెల్లడి**



**జూలూరుపాడు, మహా:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో ఉసికల రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆత్మీయ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఉసికల మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణలో జరగబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో జనసేన పార్టీ తెలంగాణ వ్యాప్తంగా అన్ని చోట్ల పోటీ చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాల్లూరి వెల్లడించడం జరిగిందని, దానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. దానిలో భాగంగా భద్రాద్రి జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ వేముల కార్తీక్, వైరా నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ కట్టా రామకృష్ణ ఆదేశాలతో మండల స్థాయి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి, మండల వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తాటికొండ చలపతిరావు, పురేటి జోగారావు, కాశీమళ్ళ ప్రేమ్ కుమార్, గడిదేశీ కరుణాకర్, గణప సాయి కుమార్, పార్టీ కార్యకర్తలు, జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.